క్లుప్తంగా

తెయూ హాస్టల్ సమస్యలు పరిష్కరించండి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లోని బాలుర, బాలికల హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వర్సిటీ ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం తెయూ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శివ మాట్లాడుతూ.. బాలికల వసతి గృహంలో గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బాలికలకు నూతన వసతి గృహం నిర్మించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు నవీన్ సాయికృష్ణ, ప్రమోద్, పవన్‌రాజ్, సైమన్, అవినాష్, ప్రసాద్, శ్రావణ్, జయంత్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): జిల్లాకేంద్రంలో 26న నిర్వహించనున్న 'వాహన ర్యాలీ' కార్యక్రమ కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీ రైతు ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖిత పూర్వక హామీ నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని, వెంటనే ప్రధాని తన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ వాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీకి రైతులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రైతు సంఘాల నాయకులు భూమయ్య, ఎర్రన్న, చిన్నయ్య, నర్సయ్య, ఆశన్న, గంగారాం పాల్గొన్నారు.

'కార్పొరేటర్ వ్యాఖ్యల'పై విచారించాలి



నిజామాబాద్ సిటీ: నగరంలోని ధర్మపురి హిల్స్ స్మశానవాటిక స్థలం కబ్జా, అక్రమ మొరం తవ్వకాల విషయంలో కార్పొరేటర్ హరూన్‌ఖాన్ చేసిన వాఖ్యల వెనుక ఉన్నవారిపై కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు ఖైసర్ డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల హరూన్‌ఖాన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కబ్జాతో సంబంధం ఉన్నవారి గురించి చెప్పారని అయినప్పటికీ ప్రభుత్వం అరున్‌ఖాన్ వాఖ్యాలను పట్టించుకోకుండా కేవలం అతడిపై చర్యలు తీసుకుని చేతులుదులుపుకుందన్నారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపించాలన్నారు. సమావేశంలో నాయకులు నరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రమణారావుకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: ఇటీవల మృతిచెందిన ఇరిగేషన్ డీఈ రమణారావుకు శాఖ సిబ్బంది, టీఎన్జీవోస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని ఇరిగేషన్ ఐబీ డివిజన్ కార్యాలయ ఆవరణలో మంగళవారం నీటి పారుదలశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రమణారావు అకాల మరణాన్ని చింతిస్తూ నీటి పారుదలశాఖ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగులందరూ సంఘటితంగా హక్కుల సాధనకు కోసం పోరాటానికి కలిసి రావాలని, మేమందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంఘం అమిత్ కుమార్, నీటి పారుదల శాఖ అధికారులు బద్రినాథ్, ఉదయ్ కుమార్, అశోక్ కుమార్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

మాక్లూర్: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌శంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు కొండ గంగాధర్, పద్మారావు, సాయమ్మ పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి





నగరంలోని మార్కండేయ ఆలయంలోని మూలవిరాట్.. శోభాయాత్ర రథం వద్ద పద్మశాలి సంఘ సభ్యులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లి మార్కండేయ ఆలయంలో మంగళవారం మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు మార్కండేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన శోభాయాత్రను అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా ప్రారంభించారు. వినాయక్‌నగర్ శ్రీ మహాలక్ష్మీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. జయంతి సందర్భంగా పలు ప్రాంతాలలో అన్నదానం నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లో భక్త మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించారు. 62వ తర్వ సంఘ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వేముల కిషన్, ప్రధానకార్యదర్శి రచ్చ ఆనంద్, నాయకులు రచ్చ ఆంజనేయులు, గూడ నర్సింహులు, రాజేశ్వర్, శ్రీనివాస్, రాజశేఖర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా



నగరంలో మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న పద్మశాలీలు..



మార్కండేయ మందిరంలో యజ్ఞం నిర్వహిస్తున్న సంఘ సభ్యులు



బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో..



బోర్గాం(పి) గ్రామంలో..



ఇందల్వాయి మండలంలో..

రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ఇందల్వాయి మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



ఇందల్వాయి తండాలో 'కంటి వెలుగు' కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి: రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ వీజీ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు మంజూరైన 40 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వృద్ధులకు, కంటి సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, నూతన రోడ్లకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అర్థరహిత విమర్శలు చేస్తున్నాయన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జెడ్పీటీసీలు సుమన రవిరెడ్డి, బాజిరెడ్డి జగన్, ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి...

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు మంగళవారం ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సర్పంచ్‌లు తెలిపారు. సిరికొండ, తాళ్లరామడుగు, పెద్దవాల్గోట్ సర్పంచ్‌లు రాజారెడ్డి, లక్ష్మీనర్సయ్య, గంగాదాసు, మైలారం ఉపసర్పంచ్ సత్యానంద్, బీఆర్‌ఎస్ నాయకులు రాజన్న ఉన్నారు.

'మున్నూరుకాపులకు అండగా ఉంటా'

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



సీడీపీ ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మున్నూరుకాపులకు అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం అదనపు భవనముల నిర్మాణానికి మంగళవారం ఆయన రూ. 25లక్షల సీడీపీ నిధులు మంజూరు చేసి, ప్రొసీడింగ్ కాపీలని సంఘం సభ్యులకు అందజేశారు. అనంతరం జిమ్, కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. పాత కలెక్టర్ కార్యాలయం ఉన్న స్థలంలో కళాభారతి నిర్మాణానికి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలోనే భూమి చేస్తామన్నారు. రఘునాథ చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మేయర్ నీతూకిరణ్ ,నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, శంభుని గుడి చైర్మన్ మల్కాయి మహేందర్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రథం పనుల పరిశీలన..

నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంఠేశ్వర్ స్వామి ఆలయంలో నూతన రథం పనులను అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా మంగళవారం పరిశీలించారు. అనంతరం నగరంలోని పలు ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.

మద్దతు ధర రూ.15వేలు చెల్లించాలి



డీటీ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

సిరికొండ: రైతులు పండించిన పసుపు పంటకు క్వింటాలుకు రూ.15వేలు మద్దతు ధర చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్ కార్యాలయంలో డీటీ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పసుపు పంట మార్కెట్లో రూ. 5వేలకు మించి ధర రావడం లేదన్నారు. పెట్టుబడులు పెరిగిపోయాయని, పసుపు పంటను అమ్మితే పెట్టుబడులు కూడా రావడం లేదని వాపోయారు. పసుపు బోర్డును ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, పీవైఎల్ మండలాధ్యక్షుడు సాయన్న, ఏఐకెఎంఎస్ నాయకులు భూమేష్, సంజీవ్, ఎల్లయ్య, సాయన్న, కృష్ణ, గంగన్న, ప్రవీణ్, రాజన్న పాల్గొన్నారు.

'ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే'



నగరంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఏఐపీకేఎంఎస్ నాయకులు

సుభాష్‌నగర్: యాంత్రీకరణతో ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వ్యవసాయ కూలీలు, కార్మికులకు ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వాలదేనని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి దేవరాం పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు వారు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని, మిగులు భూములన్నీ కార్మికులకు పంచి జీవనోపాధి కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 16కోట్ల మంది, రాష్ట్రంలో 60 లక్షల మందికిపైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, ఉపాధి లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 55 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు రూ.10వేలు జీవనభృతి ఇవ్వాలని, నాణ్యమైన విద్య, వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, గంగామల్లు, వడ్డెన్న, జిల్లా సహాయ కార్యదర్శులు సాయారెడ్డి, అశోక్, పెద్దన్న, కిషోర్, అనీష్, రాములు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

సుభాష్‌నగర్: పెండింగ్‌లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలు, మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నవాతే ప్రతాప్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతాప్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, మెస్‌బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్ల ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను చెల్లించాలని కోరారు. నాయకులు ప్రసాద్, సతీష్, బంటు శ్రీనివాస్, రమేష్, శేఖర్, కిరణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

- శ్రీవారి ఉత్సవాలు ప్రారంభం



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో మంగళవారం శ్రీ భూనీళా సమేత బంగారు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా భక్తులు ఆలయంలో మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు చేసిన భరత నాట్యం గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, ఉపసర్పంచ్ రిత్విక్ ఉన్నారు.

నిబంధనలు పాటించని స్కూల్స్‌ల గుర్తింపు రద్దుచేయండి



నిజామాబాద్‌అర్బన్ /నిజామాబాద్ సిటీ: ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎస్‌యూవి జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణురాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ఆయన డీఈవో దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశాడు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో సరైన మౌలిక వసతులు, భద్రత ప్రమాణాలు లేని ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ పేరుతో నడుస్తున్న పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ఏడో తరగతి వరకే అనుమతి తీసుకొని పదో తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థినులకు క్రీడా పోటీలు

బోధన్‌టౌన్(బోధన్): గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థినులకు కబడ్డీ, విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఇతర పోటీలు నిర్వహించారు.

నూతన మార్పులపై అవగాహన ఉండాలి



డిచ్‌పల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువుల అమ్మకాల విషయంలో చేపడుతున్న నూతన మార్పులపై ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ డీలర్లు అవగాహన కలిగి ఉండాలని నిజామాబాద్ రూరల్ ఏడీఏ రాంబాబు తెలిపారు. మండలంలోని నడిపల్లి రైతువేదికలో మంగళవారం రూరల్ డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్ రిటైల్ డీలర్లకు నూతనంగా ప్రవేశ పెడుతున్న ఫర్టిలైజర్ ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓఎల్ఎంఎస్)పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లకు పలు సూచనలు చేశారు. మోపాల్ ఏవో రవీందర్ మాట్లాడుతూ.. ఓఎల్ఎంఎస్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు, డీలర్లు దరఖాస్తు చేసుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అధికారులు ప్రవీణ్ కుమార్, జాదవ్ హీరా, దేవిక, వెంకటేష్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,200	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,511	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

- ఇందూరు


మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

పసుపు రైతుకు స్వల్ప ఊరట

బాల్కొండ: పసుపు పంట సాగు చేసి మార్కెట్‌కు తరలించిన రైతుకు మంగళవారం మార్కెట్‌లో స్వల్ప ఊరట లభించింది. మంగళవారం మార్కెట్‌లో కొమ్ముకు క్వింటాల్‌కు రూ.6,500, దుంపలకు రూ. 6,000 ధర పలికింది. 20 రోజుల క్రితం ప్రస్తుత సంవత్సరం సీజన్ ప్రారంభమైంది. కాని ఇన్నాళ్లు ధర రూ.5800 వరకే గరిష్టంగా పలికింది. ప్రస్తుత సీజన్‌లో ఇదే అత్యధికమని రైతులు అంటున్నారు. గతేడాది చివరిలో క్వింటాల్‌కు రూ.8500 వరకు గరిష్టంగా పలికింది. ప్రస్తుత సంవత్సరం కూడా అంత కంటే ఎక్కువ ధర పలుకుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1-వీరసింహారెడ్డి- 1.20, 4.25, 7.30, 10.40
స్క్రీన్-2-వారసుడు- 1.10, 7.30, 10.40
స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -10.30, 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 -వాల్తేరు వీరయ్య -12.30, 3.10 7.10, 10.50
స్క్రీన్-2 -వాల్తేరు వీరయ్య-11.10, 9.30 వారసుడు-2.30, 6.00
స్క్రీన్-3 -వారసుడు- 11.40 - వీరసింహారెడ్డి -3.10, 6.40, 10.10
స్క్రీన్-4- వీరసింహారెడ్డి -11.10 పుష్ ఇన్ బో(ఇంగ్లీష్) -2.40, 8.25 వాల్తేరు వీరయ్య-5.05; వారసుడు -10.50

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	ధమాకా
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	50-50 (హిందీ)
విజయ్	వారసుడు

సంక్షిప్తం

ఏసీడీ పేరుతో చార్జీల వసూలు సరికాదు

ఖలీల్‌వాడి: విద్యుత్ బిల్లుల్లో ఏసీడీ పేరుతో చార్జీలు వసూలు చేయడం సరికాదని ది నిజామాబాద్ బీడీ మజ్దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి కెఎన్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 10లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని వీరిపై ఆర్థిక భారం పడుతుందన్నారు. వెంటనే ఏసీడీ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు ఉచిత విద్యుత్‌ను ఇచ్చిందని గుర్తు చేశారు.

తెయూలో స్టాఫ్‌రూం ప్రారంభం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో కాంట్రాక్టు టీచర్స్ కోసం ఏర్పాటు చేసిన స్టాఫ్ రూంను వీసీ ప్రొఫెసర్ రవీందర్ మంగళవారం ప్రారంభించారు. తెయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి, అధ్యాపకులు ఉన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ



నిజామాబాద్ సిటీ: నగరంలోని బర్కత్‌పురలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు సతీష్ సాహు, జిల్లా న్యాయ సేవాధికారికా సంస్థ కార్యదర్శి పద్మావతి, క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర సమావేశంలో ధన్‌పాల్ సూర్యనారాయణ



సుభాష్‌నగర్: మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా మంగళవారం హాజరయ్యారు. ఈసందర్భంగా సమావేశంలో ఆయన పేరు నమోదు చేసుకున్నారు.